## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136


RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :158 సోమవారం, జనవరి 6, 2025 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో

# ఘనంగా జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ

## ఆవిష్కరణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు



ఆంధ్రప్రదేశ్ కడప
అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి



రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు పరిటాల సునీత



కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి



ఆత్మకూరు మండల ఇన్చార్జ్ ధర్మవరపు బాలాజీ



పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్



ఆత్మకూరు యువజన వాణిజ్య సంఘం ప్రెసిడెంట్ శ్రీరామ్ కార్తీక్‌నందన్



ఆత్మకూరు మండలం రెవెన్యూ అధికారి మరియు ఎంపిడిఓ కార్యాలయంలో



కళ్యాణ్ దుర్గం మండల తాసిల్దార్ భాస్కర్



కళ్యాణ్ దుర్గం రూరల్ సిఐ వంశీకృష్ణ



బంగారుపాళ్యం మండలం సీఐ కత్తి శ్రీనివాసులు



హుజురాబాద్ నియోజక వర్గం టౌన్ సిఐ జ తిరుమల్



శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ దారావత్ రెడ్డి



పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య



మంచిర్యాల ఆర్డీవో గూడూరి శ్రీనివాసరావు



పల్నాడు జిల్లా వెల్దుర్తి మండల ఎస్ఐ సమందర్ వలి



# రైతు భరోసా ప్రకటనతో కాంగ్రెస్ నేతల హర్షం

## రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి అంటూ కితాబు

జనసముద్రం న్యూస్, కోహెడ, జనవరి 5: ( కోహెడ ప్రసాదరావు) దేశానికే ఆదర్శం చారిత్రక నిర్ణయంభూమి లేని వ్యవ సాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి రూ.12 వేల నగదు సాయం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల కాంగ్రెస్ వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఈ మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బసవరాజు శంకర్, సీనియర్ నాయకులు బండి పల్లి నారాయణ గౌడ్ తో పాటు పలువురు నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి ఆదివారం కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకనైనా బిఆర్ఎస్ నేతలు విమర్శలు మాని రైతుల కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కారు అభినందించాలని సూచించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాళ్ళు,రప్పలకు, గుట్టలు, హైవేలకు ఇచ్చిన రైతు బంధు బంద్ చేసి,వ్యవసాయ యోగ్యమైన పంటలు పండే భూములకే రేవంతన్న రైతు భరోసా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతు భరోసా కింద సంవత్సరానికి ప్రతి ఎకరాకి రూ.12,000 ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న మా రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ కొనియాడారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు సైతం ఇచ్చి ఆదుకోవడం రేవంత్ రెడ్డి కి సామాన్యులపై ఉన్న ప్రేమకు అద్దం పడుతుందని కొనియాడారు.ఆర్థిక ఇబ్బందులు ఎన్నున్నాగత బీఆర్ఎస్ పాలకులు మోపిన అప్పుల భారం ఎంతున్నాఅన్నదాతకు ఇచ్చిన మాటకర్షక లోకానికి చేసిన బాస ఆరునూరైనా నిలబెట్టుకో వాలన్న తపనఈ నూతన సంవత్సరాన రైతన్న జీవితానవెలుగులు నింపాలన్న పట్టుదల నిన్నటి రోజు కేబినెట్ సమావేశంల కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని వెల్లడించారు.రైతులు, పేదలకు ప్రయోజనం చేకూర్చేఈ మూడు పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26, 2025 నుండి అమలు చేయబోతున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షిస్తున్నారు.



# స్థానిక నామినేటెడ్ పదవుల్లో 30-40% మనకే రావాలి!

## అలా కేటాయింపులు జరిగేలా చూడండి

## ప్రతి ఎమ్మెల్యేనూ ఐదుగురు సీనియర్లు కలవాలి

## జనసేన నేతలకు అగ్రనాయకత్వం సూచన

అమరావతి, జనవరి 5 : ప్రైమరీ, అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీలు, మార్కెట్ యార్డుల్లో పార్టీకి గౌరవప్రదమైన స్థానాలు దక్కేలా చూసుకోవాలని. కనీసం 30-40 శాతం సీట్లు కేటాయించేలా చూడాలని జనసేన అగ్రనాయకత్వం పార్టీ జిల్లా అధ్యక్షులను ఆదేశించింది. పార్టీ అగ్రనాయకులు ఆదివారం ఉదయం జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులకు కీలక సూచనలు చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఐదుగురు జనసేన కీలక నేతలు స్థానిక ఎమ్మెల్యేల వద్దకు వెళ్లాలని.. నామినేటెడ్ పోస్టుల్లో పార్టీకి గౌరవప్రదమైన స్థానాలు కేటాయించాలని కోరాలని సూచించారు. ఏదైనా నియోజకవర్గంలో ఎమ్మెల్యే నుంచి స్పందన సరిగ్గా లేకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల పాటు రాష్ట్రాభివృద్ధి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టామని.. ఇప్పుడు పార్టీ బలోపేతానికి అందరం కలిసి పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఎలాగైతే కేడర్ పని చేసిందో.. సర్పంచ్ ఎన్నికల్లో కూడా అలాగే పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపిచ్చారు. కొంత మంది నాయకులు క్షేత్రస్థాయి సమస్యలను అగ్రనాయకుల దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని నియోజకవర్గాల్లో జనసేన నాయకులకు, కేడర్‌కు గుర్తింపు ఇవ్వడం లేదని, 10 శాతం పనులు కూడా జరగడం లేదని చెప్పారు. ముఖ్యంగా గోదావరి జిల్లాలు, రాయలసీమ జిల్లాల నాయకులు ఈ విషయాన్ని ప్రస్తావించారు. అగ్రనాయకులు స్పందిస్తూ.. కేడర్ నిరాశ చెందకుండా ధైర్యం చెప్పాలన్నారు. ముందుగా కమిటీలు ఏర్పాటు చేసుకుని, తాము చెప్పిన విధంగా ఎమ్మెల్యేల వద్దకు వెళ్లాలని.. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే నాయకత్వం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు.

# ముక్కోటి భద్రగిరి ముస్తాబు



భద్రాచలం: భూలోక వైకుంఠంగా భక్తులు భావించే భద్రగిరి.. ముక్కోటి ఏకాదశికి ముస్తాబవుతోంది. భద్రుడి తపస్సుతో వైకుంఠం నుంచి సరాసరి సాక్షాత్కరించి దర్శనమిచ్చిన శ్రీ మహావిష్ణువు అవతార రూపమే భద్రాచలం రామయ్యగా ప్రతీతి. నాలుగు చేతుల్లో ఆయుధాలు, సీతమ్మతోపాటు సోదరుడైన లక్ష్మణుడితో శ్రీరాముడు దర్శనమివ్వడం ఇక్కడి విశిష్టత.

**10న ఉత్తర ద్వార దర్శనం..**

వేడుకల్లో భాగంగా ఈ నెల 9వ తేదీ సాయంత్రం పవిత్ర గోదావరి నదిలో హంస వాహనంపై శ్రీ సీతారామచంద్రస్వామి జలవిహారం చేస్తారు. 10వ తేదీ తెల్లవారుజామున ఉత్తర ద్వారంలో దర్శనమిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. స్వామి వారు జలవిహారం చేసే హంస వాహనాన్ని ఇప్పటికే సిద్ధం చేయగా, విద్యుత్ దీపాల పనులు పూర్తి కావాల్సి ఉంది. హంస వాహనానికి గోదావరిలో ట్రయల్ రన్ సైతం పూర్తయ్యింది. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, దీనికి అనుబంధంగా ఉన్న పర్ణశాల ఆలయాలకు రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముక్కోటి వేడుకలు జరిగే ఉత్తర ద్వారానికి మరమ్మతులు నిర్వహించి పంచరంగులు వేశారు. గోదావరి తీరంతోపాటు పలుచోట్ల భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానాల గదులను సిద్ధం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో టికెట్లు అందుబాటులో ఉంచగా, భక్తులు కొనుగోలు చేస్తున్నారు.

**భద్రగిరికే ప్రత్యేకం..**

భద్రాచలంలో ముక్కోటి పర్వదినం రోజున రామయ్యను దర్శించుకుంటే ముక్కోటి దేవతలను దర్శించుకున్నంత పుణ్యం దక్కుతుందని భక్తుల నమ్మకం. ఇదేరోజున వైకుంఠంలో స్వామివారిని ముక్కోటి దేవతలు దర్శించుకుంటారని, వైకుంఠం నుంచి సరాసరి భద్రగిరిపై ప్రత్యక్షమైన స్వామివారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగి.. వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని వేద పండితులు చెబుతున్నారు. ఉత్తర ద్వార దర్శనానికి ముందురోజు సాయంత్రం గోదావరిలో జరిగే స్వామివారి తెప్పోత్సవాన్ని వీక్షించాలన్నా భద్రాచలం రావాల్సిందే. మిరుమిట్లు గొలిపే విద్యుత్‌దీపాల వెలుగులు, భక్తుల శ్రీరామ నామస్మరణల నడుమ సీతాలక్ష్మణ సమేతుడైన రామయ్య హంస వాహనంలో 'లాహిరి లాహిరి.. లాహిరిలో'అంటూ జలవిహారం చేసే అద్భుత దృశ్యాలు భద్రాచలంలో మాత్రమే ప్రత్యేకం.



# వైసీపీ అక్రమాలపై త్వరలోనే యాక్షన్!

## ప్రస్తుతం విచారణ జరుగుతోంది: లోకేశ్

విశాఖపట్నం, జనవరి 5 : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమాలపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని రాష్ట్ర ఐటీ, విద్యా మంత్రి లోకేశ్ చెప్పారు. సజ్జల రామకృష్ణారెడ్డి అటవీ భూముల ఆక్రమణ, మద్యం సహా మొత్తం అక్రమాలపై విచారణ పూర్తయ్యాక త్వరలోనే 'యాక్షన్' మొదలవుతుందని తను భావిస్తున్నట్లు తెలిపారు. బుధవారం (8న) విశాఖలో ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై ఆదివారమిక్కడి కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రుషికొండలో నిర్మించిన ప్యాలెసను ఏంచేయాలో అర్థం కావడం లేదని, రూ.700 కోట్లు దుర్వినియోగం చేశారని అన్నారు. గతంలో అక్కడున్న కాటేజీల కూల్చివేత వల్ల రూ.300 కోట్లు నష్టం వెరసి రూ.1000 కోట్లు వృథా అయ్యాయని ధ్వజమెత్తారు. ఒక ముఖ్యమంత్రి భార్య కోసం సీఎం క్యాంప్ ఆఫీసు నిర్మించడం దేశంలో ఎక్కడా లేదన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం జగన్ ప్రభుత్వం ఏంచేసిందో చెప్పాలని నిలదీశారు. ఒక్క పరిశ్రమనైనా తీసుకురాకపోగా.. ఉన్నవాటిని తరిమేశారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి ఆర్థిక ఇబ్బందులున్న మాట వాస్తవమేనని.. అయితే ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందిస్తున్నాయని చెప్పారు. ఈ కర్మాగారం ప్రైవేటీకరణ జరగదని తేల్చిచెప్పారు. 'మేం ఉత్తరాంధ్రకు ఐటీ కంపెనీలను రప్పించి విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతాం. టీసీఎస్ సెంటర్ మిలీనియం టవర్స్‌లోకి వస్తోంది. శాశ్వత సెంటర్‌కు రెండు, మూడేళ్లు పడుతుంది. ఐటీ కంపెనీలకు పెద్ద సెంటర్ నిర్మిస్తాం' అని వివరించారు. అరకు కాఫీ వ్యాపారాన్ని రూ.300 కోట్ల నుంచి రూ.3 వేల కోట్లకు పెంచుతామన్నారు. ఏజెన్సీలో గంజాయి నిర్మూలనకు ఈగిల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు 8న ప్రధాని విశాఖ వస్తున్నారని తెలిపారు. నగరంలో ఆయన రోడ్‌షో ఉంటుందన్నారు. బహిరంగ సభకు ప్రజలంతా స్వచ్ఛందంగా హాజరుకావాలని పిలుపిచ్చారు.

# కుంభమేళాకు 13 వేల రైళ్లు

## 40 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా.. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహణ

## ప్రయాగరాజ్‌లో 18 వేల మంది ఆర్‌పీఎఫ్ సిబ్బంది మోహరింపు.. మేళాకు బాంబు బెదిరింపు.. బిహార్‌లో ఒకరి అరెస్టు

ప్రయాగరాజ్, జనవరి 5: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న జరుగనున్న మహా కుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. యాత్రికులు, భక్తులను చేరవేసేందుకు రైల్వే శాఖ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 50 రోజులపాటు 13 వేల రైళ్లు నడపాలని నిర్ణయించింది. వీటిలో పది వేలు రెగ్యులర్ సర్వీసులు కాగా.. మూడు వేలు ప్రత్యేక రైళ్లు. మేళా జరగడానికి 2-3 రోజుల ముందు.. ఆ తర్వాత 2-3 రోజుల వరకు రైళ్లు నడుస్తాయి. అలాగే పవిత్ర పుణ్య క్షేత్రాలను కలుపుతూ 560 రింగ్ రైళ్లు నడుపనుంది. ప్రయాగరాజ్-అయోధ్య-వారాణసీ-ప్రయాగ్‌రాజ్, ప్రయాగరాజ్-సంగమ్ ప్రయాగ్-జాన్‌పూర్-ప్రయాగ్-ప్రయాగరాజ్, గోవింద్‌పురి-ప్రయాగరాజ్-చిత్రకూట్-గోవింద్‌పురి, ఝాన్సీ-గోవింద్‌పురి-ప్రయాగరాజ్-మాణిక్‌పూర్-చిత్రకూట్-ఝాన్సీ మార్గాల్లో వీటిని నడుపుతారు. ప్రయాగరాజ్ ప్రాంతంలోని మొత్తం 9 రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్లను కూడా రైల్వే ఏర్పాటుచేస్తోంది. భక్తులు లక్షలాదిగా తరలిరానున్న నేపథ్యంలో రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), రాష్ట్ర రైల్వే పోలీసుకు చెందిన 18 వేల మందికిపైగా సిబ్బందిని మోహరిస్తున్నట్లు ఉత్తర మధ్య రైల్వే జీఎం ఉపేంద్ర వెల్లడించారు. ప్రయాణికులకు వైద్య సేవలు అందించడానికి ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సంట్రేటర్లు, ఈసీజీ యంత్రాలతో ప్రయాగరాజ్ జంక్షన్‌లో అబ్జర్వేషన్ రూంను ఏర్పాటు చేశామన్నారు.



**ఉగ్ర బెదిరింపు..**

మహాకుంభమేళాకు ఆదివారం బాంబు బెదిరింపు వచ్చింది. ఉగ్ర దాడిచేస్తానని, వెయ్యి మందిని చంపుతానని సోషల్ మీడియాలో పోస్టుచేసిన ఆయుషకుమార్ జైస్వాల్‌ను మహాకుంభ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇతడు విద్యార్థి. బిహార్‌లోని షాదీజంగ్ వాసి. ఇన్‌స్టాగ్రాంలో నాసిర్ పఠాన్ అనే నకిలీ పేరుతో ఈ బెదిరింపు పోస్టు పెట్టి నేపాల్ పారిపోయాడు. తన పక్కింటిలోని నాసిర్ పఠాన్‌ను ఇరికించేందుకే ఆయుష్ ఆ పేరుతో పోస్టు పెట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**మేళా జరిగేది వక్ఫ్ భూమిలో!**

తమ వక్ఫ్ భూమిలో మహాకుంభమేళా జరగబోతోందని అఖిల భారత ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా షహబుద్దీన్ రజ్వీ బరేల్వీ తెలిపారు. వక్ఫ్ భూమిలో ఇంతటి ఉత్సవం నిర్వహించేందుకు అనుమతించి ముస్లింలు తమ విశాల హృదయాన్ని చాటుకున్నారని.. హిందువులు కూడా ఇచ్చిపుచ్చుకునే రీతిలో ఈ కార్యక్రమానికి తమను అనుమతించాలని అన్నారు. ఆయన వ్యాఖ్యలపై హిందూ మహాసభ మండిపడింది. పాకిస్థాన్ ప్రేరిత మౌలానాను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేసింది. మహాకుంభ్‌ను ఆటంకపరచడానికి ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నారంది.

**అణువిపత్తును ఎదుర్కొనేందుకు శిక్షణ**

మహా కుంభమేళా సందర్భంగా రసాయన, అణు విపత్తులు చోటుచేసుకుంటే ఎదుర్కోవడానికి యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. సిబ్బందిని అందుకు సన్నద్ధం చేసేందుకు గత శుక్రవారం ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చింది. యూపీ విపత్తు నిర్వహణ అథారిటీ (యూపీఎసడీఎంఏ), కేంద్రప్రభుత్వం, అణుశక్తి విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అథారిటీ ఉపాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ యోగేంద్ర డిమ్రీ ప్రారంభించారు. సంబంధిత సాధనాల ప్రదర్శనతో పాటు విపత్తు నిర్వహణలో కొత్త సాంకేతికతలు, రసాయన ప్రమాదాలపై సత్వర స్పందన, సురక్షిత సహాయ కార్యక్రమాలు, వైద్యసాయం మొదలైనవాటిపై వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మందికి శిక్షణ ఇచ్చారు.

# సంపద సృష్టికర్తలు ప్రధాని మోదీ, చంద్రబాబు

## : కేంద్ర సహాయ మంత్రి సోమణ్ణ



పెనుకొండ, జనవరి 5 : ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టికర్తలని రైల్వేశాఖ సహాయ మంత్రి సోమణ్ణ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో రూ.33.50 కోట్లతో నిర్మించిన రైల్వే ఫ్లైఓవర్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధికి మారుపేరన్నారు. చంద్రబాబు అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయన ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో తెలుగు రాష్ట్రాల్లో రైల్వేల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ప్రస్తుతం ఫ్లైఓవర్ నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల చిరకాలవాంఛ నెరవేరిందన్నారు.

## ఆ ట్రాక్టర్లు రోడ్లపై తిరిగితే సీజ్ చేస్తాం : కారంపూడి సిఐ శ్రీనివాస్ రావు



జనసముద్రం న్యూస్, కారంపూడి జనవరి 5.

దమ్ము చక్రాలతో (వీల్స్) సిమెంటు తారు రోడ్లపై తిరిగితే అటువంటి డాక్టర్లను సీజ్ చేస్తామని కారంపూడి సిఐ టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్టేషన్లో మాట్లాడుతూ దమ్ము చక్రాలు తిరగటం వలన లక్షలాది రూపాయలు తో నిర్మించిన సిసి రోడ్లు, తారు రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. ట్రాక్టర్ యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరించ వద్దని సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు.






## ఛలో "హైందవ - శంఖారావం"

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,జనవరి:05విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యం లో విజయవాడ సమీపంలో జరిగేహైందవ – శంఖారావం భారీ బహిరంగ సభకు బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం నుండి పడాల సూరారెడ్డి(బరంపురం సూరిబాబు) సబ్బేళ్ళ రామారెడ్డి(రెడ్డి సంఘము అధ్యక్షులు)చిన్నం వీరరాఘవరెడ్డి ఎంపిటిసి సభ్యులు, ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి(మునుసుబు)భవాని శంకర్(పాలకేంద్రం భవాని) ఆధ్వర్యంలో ఐదు బస్సు లలో 200 మంది బయలుదేరారు.వారికి అల్పాహారం తూర్పు తిరుమల వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం పంపించారు. వారికి భోజనాలు మిగితా ఏర్పాట్లు పడాల సూరారెడ్డి(బరంపురం సూరిబాబు)ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి హిందువు మీద ఉంది అని ఇటువంటి కార్యక్రమలాలు చేపట్టినప్పుడు ప్రతి హిందువు తమ వంతు బాధ్యత తప్పనిసరిగా ఇటువంటి సభలులో పాల్గొన్నాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 200 మందికి ఏ ఇబ్బందులు కలుగకుండా మేము కూడా వాళ్ళ కూడనే ఉండి అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేసారు..

## ముటుకూరులో ఘనంగా జరుగనున్న దుర్గాదేవి జ్యోతి దర్శనం, హరిహర బాల నాగేంద్ర స్వామి తిరునాళ్ళ మహోత్సవం





జనసముద్రంన్యూస్, జనవరి 5.

పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ హరి హర బాల నాగేంద్ర స్వామి తిరునాళ్ళ మహోత్సవం 6.1.2025 అనగా సోమవారం జరుగనుంది. ఈ సందర్భంగా స్వామివారికి అన్న సంతర్పణ, దుర్గాదేవి జ్యోతి దర్శనం, శ్రీ హరి హర బాల నాగేంద్ర స్వామి ఊరేగింపు, శ్రీ హరి హర బాల నాగేంద్ర స్వామి భజన ఉత్సవం మరియు కోలాటం, మాల వేసిన స్వాములు ఇరుముడులు, శ్రీ దుర్గా దేవి మహా అభిషేకం కార్యక్రమాలు జరుగును. కావున యావన్మంది భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం కమిటీ తెలియజేసింది. అలాగే స్వామి వారి వీరంగం మరియు విశేష అలంకరణ జరుగును.





## మానవత్వం చాటుకున్న గీతా

జన సముద్రం న్యూస్ జనవరి 05 కాశీ నగరం అప్పారావు సర్కిల్

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం వైకోట గ్రామపంచాయతీ చెన్నరాజుపోడు సమీపంలోని సున్నపురాళ్లపల్లె వాస్తవ్యులు గంగరాజు వెంకట్రామరాజు, గంగరాజు గీతా, దంపతుల ముద్దుల కుమారుడు గంగరాజు అశ్వంత్ వర్మ పుట్టినరోజు సందర్భంగా అనాధ ఆశ్రమం నందు దయాదాతృ హృదయము తో పేదల ఆకలి తీర్చాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు గొప్ప అన్నదానం జరిపించారు అశ్వంత్ వర్మ మేనత్త శ్రీలత, మేనమామ చంద్రశేఖర్ రాజు, మరియు చంద్రశేఖర్ రాజు శ్రీలతల కుమారులు నవీన్ వర్మ మనోజ్ కుమార్, మరియు బంధుమిత్రులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి , దివ్యాంగులకు, దివ్యాంగులకు బాలబాలికలకు వృద్ధ మహిళలకు, పురుషులకు మహోన్నత గొప్ప అన్నదానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్న అశ్వంత్ వర్మ తల్లిదండ్రులు గంగరాజు గీతా, గంగు రాజు వెంకట్రామరాజు, అశ్వంత్ వర్మ సోదరుడు శ్రీకాంత్ వర్మ, మేనత్త శ్రీలత, మేనమామ చంద్రశేఖర్ రాజు మొదలగువారు ఆశ్రమంలోని అందరికీ వారి చేతుల మీదుగా మహా ఖరీదైన గొప్ప అన్న ప్రసాదములను అందించారు గొప్ప మానవత్వం చాటుకున్నారు

# రాజీవ్ గృహకల్పకి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించిన మంత్రి పొన్నం

### మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్

### ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన బాలగోని వెంకటేష్ గౌడ్,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.05)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప కు ఉదయం వేళలో నాలుగు ట్రిప్పులు సాయంత్రం వేళల్లో నాలుగు ట్రిప్పులు ఆర్టీసీ బస్సులు వచ్చి పోయే విధంగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సహకారంతో టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి,తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలగౌని వెంకటేష్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి కాలనీవాసుల ఇబ్బందుల గురించి తెలియపరచి ఆర్ జి కే వాసులకు సికింద్రాబాద్ నుండి కాలనీ వరకు ఆర్టిసి బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆర్టీసీ అధికారులను కాలనీకి ఆర్టీసీ బస్సులను నడపాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆదివారం రోజు ఉదయం 9 గంటలకు ఆర్ జీ కే కాలనీలో కాలనీవాసుల సమక్షంలో ఆర్టీసీ బస్సును పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు



సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలగౌని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి ఆర్జీకే కాలనీకి ఆర్టిసి బస్సు రవాణా సౌకర్యాన్ని కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉల్లెంగుల బలరాం,దేవేందర్,యు వెంకటేష్,చలపతి రాజేందర్ నాయక్,జాఫర్ హుస్సేన్,బి రాజేందర్ నాయక్ ఐలయ్య,ఎం పద్మావతి మధురావతి ,రేణుక,గణేష్ బద్రు నాయక్,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టిడిపి గ్రామ అధ్యక్షులు పోలినగంగాధర్ మృతి పార్టీకి తీరనిలోటు మద్దిపాటి వెల్లడి



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) మారంపల్లి, జనవరి 5: ద్వారకాతిరుమల మండలం మారంపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిన గంగాధర్ తీవ్ర అస్వస్థతకు గురై స్వర్గస్తులవడంతో పోలిన గంగాధర రావు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ.పోలినగంగాధర్ రావు మృతి పార్టీకి తీరం లోటని, ఆత్మీయ మిత్రుని కోల్పోయానని, వెంకట రాజు అన్నారు, అనంతరం ఆయన పార్ధివి దేహానికి, పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలోఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజ నేయులు , భీమడోలు సొసైటీ మాజీ అధ్యక్షు లు, గన్ని. నాగ గోపాలరావు , ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, లంక సత్యనారాయణ , నల్లజర్ల మండల పార్టీ అధ్యక్షులు, తాతిన సత్యనారాయణ , మాజీ జడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరాస్వామి చౌదరి , మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను , గ్రామ కమిటీ అధ్యక్షులు నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి , నాదెళ్ళ వేణు , గ్రామ సర్పంచ్ పాతూరి విజయ రాధ గాంధీ ,, రేగంటి రాంబాబు , మొగతడకల ఓం ప్రకాష్ , గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి , మాజీ టిడిపి ఎంపీపీ.యేపూరి దాలయ్య , మండల బీసీ నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు





## కోదండ రామాలయం నందు జరిగిన మాచర్ల పట్టణ రజక నూతన కమిటీ ఎన్నిక

జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, జనవరి 5.

పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు నందు గల శ్రీ కోదండ రామాలయం నందు మాచర్ల పట్టణ రజక నూతన కమిటీ ఎన్నిక జరిగింది. వారిలో అధ్యక్షులుగా భీమవరపు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా దేవనపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మొగిలి వెంకట శ్రీనివాసరావు, ఉప కార్యదర్శిగా ఎద్దుల శ్రీనివాసరావు,ట్రెజరర్ గా తుపాకుల మల్లిఖార్జు నరావు, గౌరవ సలహాదారుడిగా భీమవరపు లక్ష్మయ్య,కార్యవర్గ సభ్యులుగాకందారపు లక్ష్మయ్య ,ముదిన తిరుపతిరావు,స్వర్ణ వెంకయ్య, భాగం హనుమంతరావు ఎన్నికయ్యారు.

## జాతీయస్థాయి సీనియర్ మెడలిస్ట్ పామిడి నక్కల రామాంజనేయులు, ఎంపిక



జనసముద్రం న్యూస్ జనవరి 05 ( పామిడి )

మహారాష్ట్ర పాల్గర్ లో 5/01/2025 నుంచి 9/01/2025 వరకు జరగబోయే సీనియర్ జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు అనంతపూర్ , కర్నూలు, సత్యసాయి, కడప, చిత్తూరు జిల్లా ల నుంచి క్రీడాకాలలకు అనంతపూర్ జిల్లా, పామిడి అంబేద్కర్ భవనం నందు 4/01/2025 న సీనియర్ టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి ,సెక్రెటరీ విక్టర్, జాతీయస్థాయి గోల్డ్ మెడలిస్ట్ సాకే గోవింద్ ఆధ్వర్యంలో ప్రాబుల్స్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది.



## పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి దొనకొండ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 85-86 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు 35 ఏళ్ల తదుపరి ఒకరినొకరు కొలుచుకుని సంతోషంతో ఆనంద ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది అదేవిధంగా 10వ తరగతి పూర్వ విద్యార్థులు వారి వారి వృత్తులను పరిచయాలు చేసుకుంటూ సంతోషంతో శుభాకాంక్షలు చెప్పుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 షేక్ అమీర్. ప్రధానోపాధ్యాయులు వివి ఆంజనేయులు పలు విద్యాలయాల్లో ప్రధానోపాధ్యాయులుగా 85 -86 సంవత్సరం విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి ఈ విధంగా కొలుచుకోవడం ఆనందదాయకమంటూ ఒకరు ప్రశంసలు తెలియజేసుకుంటూ ప్రేమ విందులో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జి నాగమల్లి కన్వీనర్ గా అందర్నీ గ్యాదర్ చేయడం జరిగింది అదేవిధంగా ఎం. వెంకటేశ్వర్లు. కాంతారావు. కొండ జాన్సన్. షేక్ మహబూబ్ బాషా. జి వసంత కుమార్. కొండ వెంకటేశ్వర్లు. వెంకట్రామయ్య. దొరై రాజ్. సుబ్రహ్మణ్యం. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## హైందవ శంఖారావం సభకు తరలి వెళ్లిన హిందూ బంధువులు

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

దొనకొండ మండలం అన్ని గ్రామాల నుంచి హిందూ బంధువులు అందరూ తెల్లవారుజామున ఐదు గంటలకి ఆనంద ఆశ్రమం చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు చేసి ఉదయం 6 గంటల నుండి రెండు బస్సుల్లో విజయవాడ సభకు బయలుదేరి వెళ్లారు మధ్యాహ్నం 12 గంటలకు సభ కార్యక్రమంలో పాల్గొని సాయంత్రం నాలుగు గంటల నుండి తిరుగు ప్రయాణం అయినట్టు శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ ప్రముఖులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు







## జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ క్రీడకారులు

జనసముద్రం న్యూస్ జనవరి 05 ( పామిడి )

37 వ జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు పలుగు జిల్లాల 28 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది.సీనియర్ విభాగంలో 640 కేజి బాయ్స్ కేటగిరిలో సీనియర్ ప్లేయర్ నక్కల రామాంజనేయులు, హనుమేష్ ,సాయికుమార్ నాయక్, ఈశ్వర్ ,శ్రీనివాస్, నాగరాజు,సందీపుకుమార్, ఎంపిక చేయడం జరిగింది. అలాగే,580 కేజీ బాయ్స్%డ% గర్ల్స్ మిక్స్ కేటగిరి లో లలితకుమారి,స్పందన,మాలిని,నాగమణి, రాణి, మరియు నాగరాజు, రాజశేఖర్ , తరుణ్, శాంతూ, షేక్ మహమ్మద్ దావూద్, ఎంపిక చేయడం జరిగింది. అలాగే 580కేజీ గర్ల్స్ సీనియర్ కేటగిరి విభాగంలో రమాదేవి, అక్షయ,యస్వంతీ, చంద్రిక, కీర్తన,అమృత, సురేఖ, మీరు పథకాలు సాధించడం జరిగింది. పథకాలు సాధించిన క్రీడాకారులు ఈ నెల 5 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మహారాష్ట్రలోని ఫల్ఘర్ జిల్లాలో నిర్వహించే 37 వ జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కలమడి చలపతి జి కొట్టాల రమేష్ ఇల్లు రమేష్ అంబేద్కర్ భవనం అధ్యక్షులు కుమార్ సుదర్శన్ ఏపీ టీం గర్ల్స్ టీ%శీ% కోచ్ గా కేజీబీవీ పి ఈ టి జ్యోతి, అలాగే షాప్ కుస్తీ కోచ్ రాఘవేంద్ర అభినందనలు తెలిపారు.

## బోండా ఉమ, బుద్దా వెంకన్న పై దాడి చేసిన నిందితుడు అరెస్టు



జనసముద్రం న్యూస్, మాచర్ల, జనవరి 5.గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టిడిపి నేతలు బుద్దా వెంకన్న, బోండా ఉమ లపై దాడి చేసిన తురక కిషోర్ ను హైదరాబాదులో ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కిషోర్ అజ్ఞాతంలో ఉన్నాడు. మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇతను ప్రధాన అనుసరుడు . 2020 సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలనకు మాచర్ల కి వెళ్ళిన బుద్ధా వెంకన్న, బోండా ఉమ లపై తురక కిషోర్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో టిడిపి నేతల కారు పూర్తిగా ధ్వంసమైంది.



## మల్కాజ్గిరి మండల్ ముదిరాజ్ మహాసభ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

జనసముద్రం దినపత్రిక జనవరి 05, ఉప్పల్ ప్రతినిధి:-

మల్కాజ్గిరి మండల్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చెరుకు సాంబరాజు ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ను హైదరాబాదు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల సంవత్సరం-25 శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్కాజిగిరి మండలం ముదిరాజ్ మహాసభ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ వంశీ ముదిరాజ్, దండు ప్రసాద్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, బిక్షపతి ముదిరాజ్, రవి ముదిరాజ్, భూమయ్య ముదిరాజ్, అరుణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..



## కార్మికులను వేధించడం మానుకోవాలి: హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్

జన సముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని కాంట్రాక్టు కంపెనీ పవర్ మెక్ సంస్థ ఇన్చార్జి అఖిల్ అదే కంపెనీలో పని చేసే 40 మంది కార్మికులకు పనిలోకి వద్దంటూ లెటర్లు జారి చేశారు.దీనిపై హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలపై మీటింగ్ ఏర్పాటు చేస్తే పవర్ మెక్ సంస్థ కార్మికులకు లెటర్ లు ఇచ్చి పనిలో నుండి తీసేయడం ఏంటని ప్రశ్నించారు.ఇలాగే కార్మికులను వేధిస్తూ వుంటే తాము చూస్తూ ఊరుకోమని ,కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని,సింగరేణి యాజమాన్యం తమ కాంట్రాక్టర్ లను అదుపులో పెట్టాలని ఎస్టిపిపి ఈడి రాజశేఖర్ రావు కు విజ్ఞప్తి చేశారు. ఎస్టిపిపి లో భూములు కోల్పోయిన వారిని,ప్రభావిత ప్రాంతాల వారిని ప్రస్తుతం ఉద్యోగాలు లేవు అంటూనే ఇతర ప్రాంతాల వారిని ,ఇతర రాష్ట్రాల వారిని ఉద్యోగాల్లో పవర్ మెక్ సంస్థ నియమించు కుంటుందని, మరి వారికి ఎలా ఇక్కడ ఉద్యోగాలు ఉన్నాయి అని ప్రశ్నించారు.ఇకనైనా ఎస్టిపిపి,పవర్ మెక్ యాజమాన్యం కార్మికులపై వేధింపులు ఆపేసి కార్మికుల సమస్యల పై చర్చ జరిపి సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని లేకపోతే సమ్మె కు దిగుతామని తెలియ జేశారు.భూ నిర్వాసితులకు,ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగుల్ని ఉద్యోగాల్లో చేర్చుకోవాలని లేకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## పరశురామునిగా దర్శనం ఇచ్చిన భద్రాద్రి రాముడు.



జన సముద్రం జనవరి5 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాడు భద్రాద్రి రామయ్య పరశురామునిగా దర్శనం ఇచ్చారు. పరశురాముని దర్శించుకున్న భక్తులు జై పరుశురాం జై జై భద్రాచలం సీతారామ్ అంటూ స్వామివారిని ప్రార్థించారు.




## వెలుగు క్రియేషన్స్ బ్యానర్ నూతన సినిమా పూజ కార్యక్రమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.05)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-వెలుగు క్రియేషన్స్ బ్యానర్ పై నూతనంగా చేపట్టబోయే చిత్రాన్ని ప్రజలందరూ ఆదరించాలని చిత్ర నిర్మాణ టీం సభ్యులు కోరారు.నిర్మాతలు నారాయణ వెలుగు శ్యాంసుందర్ నేత కోడెం సంయుక్తంగా నిర్మించబోతున్న ఈ సినిమాలో హీరోగా భరత్ వెలుగు నటిస్తుండగా సర్విశెట్టి హనుమతేజ దర్శకత్వం వహిస్తున్నారు.ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాన్ని ఘట్కేసర్ లోని కొండాపురం గ్రామంలో వేద పండితుల మధ్య సినిమా చిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. 1970-80 నాటి తెలంగాణ పరిస్థితులు నేపథ్యంలో కొనసాగే ఈ చిత్రం ప్రజల మన్ననలను చూరగొంటుందని నిర్మాతలు దర్శకత్వ బృందం తెలిపారు.ఈ పూజ కార్యక్రమంలో డిఓపి శ్రావణ్ కొంపెల్లి డైలాగ్ రైటర్ కరుణాకర్ స్క్రీన్ ప్లే రైటర్ రాజా కోకిల గడ్డ ఆర్ట్ డైరెక్టర్ కోడూరి కార్తికేయ కో డైరెక్టర్ పవన్ దేవరాజ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సుదర్శన్ సామల నటీనటులు సినిమా చిత్ర యూనిట్ బృందం పాల్గొన్నారు.

# రైతు భరోసా ప్రకటనతో కాంగ్రెస్ నేతల హర్షం


### -రైతు బిడ్డసీఎం రేవంత్ రెడ్డి అంటూ కితాబు




జనసముద్రం న్యూస్, కోహెడ, జనవరి 5: ( కోహెడ ప్రసాదరావు)

దేశానికే ఆదర్శం చారిత్రక నిర్ణయంభూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి రూ.12 వేల నగదు సాయం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల కాంగ్రెస్ వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఈ మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బసవరాజు శంకర్, సీనియర్ నాయకులు బండి పల్లి నారాయణ గౌడ్ తో పాటు పలువురు నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి ఆదివారం కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకనైనా బిఆర్ఎస్ నేతలు విమర్శలు మాని రైతుల కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కారు అభినందించాలని సూచించారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోరాళ్ళు,రప్పలకు, గుట్టలు, హైవేలకు ఇచ్చిన రైతు బంధు బంద్ చేసి,వ్యవసాయ యోగ్యమైన పంటలు పండే భూములకే రేవంతన్న రైతు భరోసా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రైతు భరోసా కింద సంవత్సరానికి ప్రతి ఎకరాకి రూ.12,000 ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న మా రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ కొనియాడారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు సైతం ఇచ్చి ఆదుకోవడం రేవంత్ రెడ్డి కి సామాన్యులపై ఉన్న ప్రేమకు అద్దం పడుతుందని కొనియాడారు.ఆర్థిక ఇబ్బందులు ఎన్నున్నాగత బీఆర్ఎస్ పాలకులు మోపిన అప్పుల భారం ఎంతున్నాఅన్నదాతకు ఇచ్చిన మాటకర్షక లోకానికి చేసిన బాసఆరునూరైనా నిలబెట్టుకోవాలన్న తపనఈ నూతన సంవత్సరానరైతన్న జీవితానవెలుగులు నింపాలన్న పట్టుదలనిన్నటి రోజు కేబినెట్ సమావేశంల కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని వెల్లడించారు.రైతులు, పేదలకు ప్రయోజనం చేకూర్చేఈ మూడు పథకాలనుగణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26, 2025 నుండిఅమలు చేయబోతున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నామని కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు హర్షిస్తున్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి హుజురాబాద్)

హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట పట్టణ, వీణవంక, ఇళ్ళందకుంట మండలాల పార్టీ అధ్యక్షుల నియామకం ఆదివారం జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నూతనంగా నియమించబడ్డ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మేకల తిరుపతి, మండల అధ్యక్షుడిగా కొల్లూరి కిరణ్ కుమార్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా సుంకరి రమేష్, మండల అధ్యక్షుడిగా వీరమనేని పర్శరామరావు, వీణవంక మండల అధ్యక్షుడిగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఇళ్ళందకుంట మండల అధ్యక్షుడిగా పెద్ది కుమార్ లు నియమితులైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీని నమ్ముకొని, పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, రాబోయే రోజుల్లో పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ తగిన గుర్తింపు ఇచ్చి కార్యకర్తలను కాపడుకుంటామన్నారు. ఎవరు అధైర్యప డొద్దని అందరికీ అవకాశాలు ఇస్తామని భరోసా ఇచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీని బలపరచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ స్థాయిలో సీట్లు పొంది ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి,హనుమాన్ దేవాలయ చైర్మెన్ కొలిపాక శంకర్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, సాహెబ్ హుస్సేన్, సొల్లు బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జనసముద్రం క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ దారావత్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 4 మహబూబాబాద్ జిల్లా తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు చేసి, వందల మందికి కంటి చూపును ప్రసాదిస్తున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర జనసముద్రం క్యాలెండర్ ని చైర్మన్ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి ఆవిష్కరించి మొదటి క్యాలెండర్ ను జన సముద్రం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పురుషోత్తం దొంతు కి అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి మీడియా మిత్రులను ఉద్దేశించి మాట్లాడుతూ మీడియా రంగం అనేది చాలా పెద్ద వ్యవస్థ, ఇందులో ఒడిదడుగులు చూసుకొని, సమాజానికి మంచిని అందించే విధంగా ఉండాలి. నడుస్తున్న సమాజంలో జర్నలిస్టులకు గుర్తింపు లేకుండా పోయింది. నిజాన్ని నిర్భయంగా చూపించే వారే జర్నలిస్టులు. మా కంటి హాస్పిటల్ లో జనసముద్రం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం, మీడియా మిత్రులతో ఇలా సరదాగా గడపడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ ఆవిష్కరణలో శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ దారావత్ భవాని, జన సముద్రం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దొంత పురుషోత్తం కంటి హాస్పిటల్ మేనేజర్ ధారావత్ బాలునాయక్, పిఆర్ఓ మోహన్ నాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోతు లక్ష్మణ్, ఆంగోతు అఖిల్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, వెన్నెల, దివ్య తదితరులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.

## హుజురాబాద్ మండల అధ్యక్షుడు కి సన్మానం



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 5 హుజురాబాద్ )

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొల్లూరి కిరణ్ కుమార్ ఎన్నికవ్వడం జరిగింది. కిరణ్ ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అందించారు. ఈ ఎన్నిక పట్ల కాంగ్రెస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి చాంద్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది




## ఆశా వర్కర్ శారద కుటుంబానికి చేయూత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 5

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 26 వ వార్డు కు చెందిన ఆశా వర్కర్ శారద భర్త ఇటుకాల వీరన్న 3 రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ తో చనిపోవడం జరిగింది,శారద కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి వారి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ మరియు ఎండి రజియా - పాషా లు కలిసి చెరొక 25 కేజీల చొప్పున 50 కేజీల బియ్యం అందచేశారు,



## సమాజ శ్రేయస్సులో మీడియా పాత్ర కీలకమైనది కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ,జనవరి,06(జనసముద్రం న్యూస్)

ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిలా పనిచేస్తూ సమాజశ్రేయస్సులో పత్రికల పాత్ర కీలకమైనదని కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు,ప్రాణాలను ఫణంగా పెట్టి రాత్రింబవళ్ళు తేడా లేకుండ అన్యాయం,అవినీతి,చీకటి కోణాలను వెలుగులోకి తెస్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివని ఆయన అభినందించారు,జనసముద్రం దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను అదివారం జనసముద్రం దినపత్రిక రిపోర్టర్ కేశమని జంగయ్య,స్థానిక నాయకులతో కలిసి హైదరాబాదు తన ఆఫీసులో కాశిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలుగెత్తుతూ ప్రజల పక్షాన నిలుస్తున్న జనసముద్రం దినపత్రిక అన్నివర్గాల అభిమానం చురగొన్నట్లు ఆయన ప్రశంసించారు,ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్,కిసాన్ సేల్ అధ్యక్షుడు పర్వత రెడ్డి,పుల్లయ్య,నరసింహ,తదితరులు పాల్గొన్నారు




## జనసముద్రం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మహేష్

వెల్దండ,జనవరి,06(జనసముద్రం న్యూస్)

జనసముద్రం దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ నీ మహేష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మహేష్ మాట్లాడుతూ అక్షరం సాక్షిగా ప్రజల పక్షంగా వాస్తవిక వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వార్తా కథనాలు అందిస్తున్న జనసముద్రం దిన పత్రిక నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసముద్రం న్యూస్ రిపోర్టర్ కేశమోని జంగయ్య, బిక్కమల్ల శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## తెలియజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేవెళ్ళ జమ్మయ్య

శేరిలింగంపల్లి, జనవరి 5 జనసముద్రం న్యూస్



నూతన సంవత్సరం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ మాజీ యూత్ ఉపాధ్యక్షులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు ని వారి నివాసంలో మర్యాద పూర్వకం గా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేవెళ్ళ. జమ్మయ్య



## ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు సలికంటి జానయ్య గారు ఆధ్వర్యంలో మిల్లు డ్రైవర్ చింత శీనన్న గారి కుటుంబ భరోసా 60 వేల రూపాయలు ఆర్థిక సహాయం





జనసముద్రం న్యూస్ జనవరి 6 హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రవికుమార్

ఈరోజు మన మిల్లు డ్రైవర్ చింతా శీనన్న గారి కుటుంబ భరోసా 60 వేల రూపాయలు ఫార్ బాయిల్డ్ మిల్ డ్రైవర్స్ అందరూ కలిసి ఆర్థిక సాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో TRSKV. అధ్యక్షులు చలువాది సైదులు INTUC అధ్యక్షులు సలిగంటి జానయ్య CITU అధ్యక్షులు చింతకాయల పర్వతాలు సిహెచ్ ఎర్రయ్య ఎం వీరబాబు ఎస్ బాలకృష్ణ పి లింగయ్య వి బ్రహ్మం పి వెంకన్న పి మల్లయ్య సీతారాములు బి వెంకటరెడ్డి లోకేష్ డ్రైవర్లు పాల్గొన్నారు

## నేటి బాల మేధావి రేపటి శాస్త్రవేత్త

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 5



మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో నివాసముంటున్న మానుకోట వనజీవి, వనమిత్ర , హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న కుమారుడు దైద హర్షిత్ తండ్రి బాటలో పయనిస్తూ ఆయనను ఆదర్శంగా తీసుకొని అతి చిన్న వయసులోనే 10 వేల మొక్కలు పంపిణీ చేసినందుకు ఆ బాల పర్యావరణ పరిరక్షకునికి 3వ తరగతి చదువుతున్నప్పుడు పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న సేవలను గుర్తించి చైల్డ్ లైన్ జిల్లా అవార్డుకు ఎంపిక చేశారు. పర్యావరణ కోసం కృషి చేస్తూనే తనకున్న నైపుణ్యంతో పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే ఆవిష్కరణలు చేయడానికి అనునిత్యం ఆలోచిస్తూ తాను రూపొందించిన ఓ ఆవిష్కరణను తన ఉపాధ్యాయులకు చూపగా వారి సూచనలు సలహాలు తీసుకుంటూ ఒక జెసిబి ని తయారు చేశాడు. అంతకు ముందు సీసా మూతలు, సన్నని రాడ్,వాడి పారేసిన బ్యాటరీ తో విద్యార్థులు చదువుకొనేందుకు ఉపయోగ పడే స్టడీ లైట్,తక్కువ ఇంధనం,అతి తక్కువ ఖర్చుతో కాలుష్యం నివారణకు ఉపయోగపడే వాహనాలు, పడవలు,ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ వంటి ఆవిష్కరణలు తయారీ చూసిన కొంత మంది ఉపాధ్యాయులు , విద్యావేత్తలు,హర్షిత్ ను అభినందించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏర్పుల వీరస్వామి. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కొమిరె ఉప్పలయ్య.,కవి, రచయిత జలగం వీరస్వామి. అధ్యాపకులు,గాయకులు దోసపాటి మల్లయ్య.బండ ఆశయ్య లు ఈ బాల మేధావి రేపటి సైంటిస్ట్ కావాలని ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుతూ అందుకు ఉపయోగపడే ఎన్నో ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు

# రైతు భరోసా కొరకు రైతులు మళ్లీ అప్లై చేసుకోవాలనడం సరైనది కాదు

### గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

### -రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-రాష్ట్ర ప్రభుత్వం గత వానాకాలం,యాసంగి పంటలకు ఎకరాకు 7500/- రూపాయలు ఇస్తానన్న వాగ్దానాన్ని పక్కనపెట్టి రైతులు మళ్లీ అప్లై చేసుకోవాలనడం సరైనది కాదని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో ఆదివారం రోజున రైతు సంఘం సభ్యత్వం చేర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి ఇవ్వాలన్నారు .ప్రభుత్వం దగ్గర రాష్ట్రంలోని రైతుల వివరాలు ఉన్నప్పటికీ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అనడం కాలయాపన చేసేందుకు దారి తీస్తుందన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద వ్యవసాయ యోగ్యమైన భూముల వివరాలు ఉండగా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అనడం లబ్ధిదారులను తగ్గించేందుకు జరిగే కుట్రలో భాగమే అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రైతు భరోసా జనవరి 26న చెల్లించాలన్నారు. రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా మత్త అనంతారం పై భాగంలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చేయాలన్నారు. నవంబర్ 8న సంగెం బహిరంగ సభలో మాట్లాడిన విధంగా ముఖ్యమంత్రి వెంటనే పనులు ప్రారంభించి మూసీ నదిలో స్వచ్ఛమైన నీటిని పారించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని 'భూభారతి' '2024' గా పేరు మార్పు చేసిన చట్టాన్ని గవర్నర్ ఆమోదించి,గజిట్ ప్రకటించిన తర్వాత ఈ చట్టానికి రూల్స్



రూపొందించాల్సి యున్నది. ఇందులో సాగుదారుల హక్కులు నమోదు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ భూభారతి చట్టంలోని 23 సెక్షన్లలో ఎక్కడా పేర్కొనలేదన్నారు. సాదా బైనామాలను 2023 డిసెంబర్ 9 కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటి వరకు వచ్చిన దరఖాస్తులను ఆమోదించాలన్నారు. అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయాల న్నారు. ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు .దేవాదాయ, ధర్మాదాయ,వక్ఫ్ భూములను సాగు చేస్తున్న సాగుదారుల పేర్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, నాయకులు బోయిని బాలయ్య,గడగోటి వెంకటేశం,ఆరె లింగం,మార్త బిక్షపతి,చెరుకు గణేష్,మార్త భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖేష్ చంద్రకర్ హత్యను టి.యూ.డబ్ల్యూ.జె హెచ్-143 తీవ్రంగా ఖండించింది

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 5 మహబూబాబాద్ పట్టణ పరిధిలో అంబేద్కర్ సెంటర్లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ కు చెందిన ఎన్‌డిటివి జర్నలిస్ట్ గా పనిచేసిన ముఖేష్ చంద్రకర్ హత్యను టియూడబ్ల్యుజే హెచ్-143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య తీవ్రంగా ఖండించారు. ముఖేష్ చంద్రకర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుట్టయ్య మాట్లాడుతూ... బీజాపూర్ కు చెందిన యువ, అంకితభావం కలిగిన జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్య చాలా బాధాకరం, హృదయ విదారకంగా ఉంది. ముఖేష్ నిష్క్రమణ జర్నలిజం వర్గాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది, సమాజానికి తీరని లోటు. ఈ హత్య హేయమైనదని, పిరికిపంద చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖేష్ నడిపే "బస్తర్ జంక్షన్" అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా బస్తర్ ప్రాంతంలోని సమస్యలను వెలికి తీసే క్రమంలో జరుగుతున్న అవినీతిపై అనేక కథనాలను వెలుగులోకి తేవడంతో.. అవినీతిపరులైన కాంట్రాక్టర్లు ముఖేష్ ను హత్య చేశారని, ప్రజాస్వామిక దేశంలో ఇలాంటి హత్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని, ఈ దుర్ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె హెచ్-143 అర్బన్ అధ్యక్షుడు





హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఇరుకుల కిరణ్ కుమార్, రాసూరి లక్ష్మయ్య, అమ్మటి వెంకన్న, సహాయ కార్యదర్శి బండ రాజ్ కుమార్, సభ్యులు మాలోత్ సీతారాం నాయక్, ఎండి. యాకూబ్, ఆకుల నవీన్ దొంతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం కోసం ఈ నెల 20న కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

### అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటి పిలుపు





యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే దాటి నాలుగు మండలాల్లోని 40 గ్రామాలకుపైగా రాకపోకలు (ప్రయాణం) కొనసాగించడానికి అండర్ పాస్ నిర్మాణం చేయాలని ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య,కో- కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి,సిల్వేర్ మధు పిలుపునిచ్చినారు. ఆదివారం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో కరపత్రము ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎల్లయ్య,సిద్ధారెడ్డి,మధు పాల్గొని మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడం వల్ల రోడ్డు దాటుతూ వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిశాయని ఆవేదన వెలిబుచ్చారు. అనేకమంది ఆక్సిడెంట్ లో కాళ్లు చేతులు పోగొట్టుకొని అంగవైకల్యంతో అప్పుల పాలై బతుకు జీవుడా అని బ్రతుకుతున్నారని అన్నారు. పాలకులు మారిన,ప్రజాప్రతినిధులు మారిన,ప్రభుత్వాలు మారిన ఆయా గ్రామాల ప్రజల బతుకులు మాత్రం మారలేదని వారు వాపోయారు. కేవలం ప్రజలను



ఓట్లప్పుడు ఓటర్స్ గా చూస్తున్నారు తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలను,జవాబుదారితనాన్ని మాత్రం ఎంపీలు,ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు అమలు చేసి పాటించడం లేదని విమర్శించారు. కనీస జ్ఞానము పరిజ్ఞానమున్న ఎవరైనా ఒక రోడ్డు వేస్తున్నప్పుడు ఆ రోడ్డు దాటడానికి సరైన మార్గం ఉండాలని ఆలోచన ఎందుకు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నుండి ఈ నెల 19 వరకు అన్ని గ్రామాల్లో సభలు,సమావేశాలు నిర్వహించి సంతకాల సేకరణ చేసి వందలాది మందితో 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ తర్వాత కూడా ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేసి అవసరమైతే సడక్ బంద్ కార్యక్రమాన్ని, వంటావార్పు కార్యక్రమాన్ని తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య పాల్గొని మాట్లాడగా అనంతరం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటి రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షులుగా కొమురెల్లి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సుబ్బురు శ్రీశైలం,ప్రధాన కార్యదర్శిగా చిన్నం సత్యనారాయణను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నం మహేష్,సుబ్బురు పోశయ్య,రాములు, మల్లికార్జున్ రెడ్డి, బాలల రాములు,వారాల శోభ,చిన్న బీర్ మల్లయ్య,పెద్ద కిష్టయ్య,భువనగిరి రఘు, సిహెచ్. లలిత, శ్రీశైలం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు భగవద్గీత బహుకరణ, క్యాలెండర్ ఆవిష్కరణ.

### ఈకొత్త సంవత్సరంలో మంత్రివర్గంలో చోటు కల్పించాలి.

### శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 5

మహబూబాబాద్. కర్తవ్య బోధనాస్త్రం భగవద్గీత అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.బీ. మురళీ నాయక్ కు భగవద్గీతను బహుకరించారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ భగవద్గీత ఉపనిషత్తుల సారమని, గీతా పఠనం లక్ష్యసాధనకు, పాపహరణకు మార్గమని అన్నారు. ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధికోసం మురళీనాయక్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వైద్యునిగా మనుషలను బాగుచేసిన మురళి నాయక్ వ్యవస్థలో ఉన్న అవినీతిపై యుద్ధం ప్రకటించి పేదప్రజల హృదయాల్లో నిలిచార న్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని కౌరవసైన్యానికి కునుకులేకుండా పోయిందని ఎద్దేవాచేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టనష్టాలను తీరుస్తున్న గొప్ప నాయకుడు మురళీ నాయక్ అని కొనియాడారు. నిరంతర ప్రజాసేవకుడైన మురళీ నాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. భగవద్గీత పఠనంతో అసురులను జయిస్తూ రాజ్యభివృద్ధి, ప్రజల ఉన్నతిని పెంచే ఆత్మస్థైర్యం సిద్ధిస్తుందన్నారు. స్వపక్షంలోనూ, విపక్షం లోనూ ఉన్న శతృమూకలను చీల్చిచండాడే గొప్పశక్తికి గీత గీటురాయన్నారు. మంచిమనస్సున్న మురళీ నాయక్ కు మానుకోటను బంగారుకోటగా తీర్చిదిద్దే సంకల్పానికి ఆ కృష్ణభగవానుడు అండగానిలిచి ఆదేవదేవుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ప్రార్థించారు. మురళీ నాయక్ చేస్తున్న సేవలు, అభివృద్ధి ఎప్పటికీ విరాజిల్లుతాయని అన్నారు. అనంతరం మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రజలు నాకిచ్చిన బాధ్యతను ఎన్ని ఆటంకాలు ఎదురైనా నెరవేరుస్తానన్నారు. నా ఆశ, ఆశయం, నాజీవితం బడుగుబలహీనవర్గాల అభివృద్ధికే అంకితమన్నారు. నాకోసం కష్టపడ్డ ప్రతిఒక్కరికి సరైన న్యాయం చేస్తానని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అసిఫ్, గంద్రాతి మల్లేష్, గోనె శ్యామ్ రావు, కొండి సాయికిరణ్ నేత, గుంజె హన్మంతు, బొమ్మరాజు కుమారస్వామి, రామిశెట్టి ఉప్పలయ్య, జనార్దన్



తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత:

జన సముద్రం న్యూస్ భీమారం: చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి భీమారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య రాజ్ కుమార్ పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ భీమారం మండల కేంద్రంలో వైకుంఠ రథం ఏర్పాటు చేయాలని తద్వారా భీమారం మండలంలోని ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని అలాగే భీమారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సరైన సౌకర్యాలు లేవని అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు





## టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం:



జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఆదివారం రోజున టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్కే ఫౌండేషన్ నర్సింగాపూర్ యువత ఆధ్వర్యంలో ప్రారంభమైంది ఆర్కే ఫౌం డేషన్ చైర్మన్ భూక్య రాజ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని యువకుల లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్టు నర్సింగపూర్ యువత ఆధ్వర్యం లో పోటీలు విజయవంతం కావాలని ఆశించారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు


## పులి, అధికారులు, లేని టైగర్ జోన్ నీ వెంటనే రద్దు చేయాలి అని అదిలాబాద్ ఎంపీ కి వినతి

### పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం

### సరైన అధికారులు సిబ్బంది లేక బలవుతున్న కింది స్థాయి అధికారులు



ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 05 జన సముద్రం న్యూస్ కవ్వాల్ అభయారణ్యం లో సరిగ్గా పులులు గానీ సరైన అధికారులు లేని కవ్వాల్ అభయారణ్యానికి ఆంక్షలుతో గిరిజనుల మీద దాడులు ఆంక్షలతోటి చెక్పోస్టుల వద్ద ప్రయాణికులను అభయారణ్యంలో గల గ్రామాల్లో గ్రామాల్లోని ప్రజలు వాళ్ళ ఇండ్లలోకి వెళ్ళనివ్వకుండా ఆంక్షలు పెడుతూ కవ్వాల్ టైగర్ జోన్ నిషేధించాలని ఎంపీ గోడం నాగేష్ కు పిడిఎస్యు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కనికరపు ప్రభంజన్ వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవ్వాల్ అభయారణ్యం పకృతికి పెట్టిన పేరు రాష్ట్రంలో అత్యధికంగా గిరిజన జాతి గూడాలతో నిర్మించబడిన అడవి అలాంటి అడవిని అధికారులు కవ్వాల్ టైగర్ జోన్ అనే పేరుతో ఆంక్షలు విధిస్తూ గిరిజనులను ప్రజలను వారి ఇండ్లకు గాని వారి పొలాలకు గాని చేన్లకు గాని వెళ్ళనివ్వకుండా పులి అని బెదురు పదంతో అధికారులు గిరిజనులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఆసిఫాబాద్ జిల్లాలో ఇప్పటివరకు నాలుగు పులులు కనుగొనగా ఒకటి పట్టుకున్నారు కానీ సరైన కవ్వాల్ టైగర్ జోన్ లో ఇప్పటివరకు ఒక్క పులి జాడ కూడా కనుక్కోలేకపోయారు. దానికి కారణం సరైన అధికారులు లేక సరైన సిబ్బంది లేక. కవ్వాల్ అభైరన్యం ఉన్నప్పుడు 300 మంది అధికారులు సిబ్బందితో ఉన్న కవ్వాల్ అభయారణ్యం నేడు కనీసం 100 మంది సిబ్బందితో కూడా లేదు అంటే హాస్య పదం ఇప్పటికైనా అధికారులు కవ్వాల్ పులుల రక్షణ ప్రాంతంగా తీసివేసి కవ్వాల్ అభయంగా తీర్చాలని ప్రజలు గిరిజనులు గ్రామస్తులు నాయకులు కోరుకుంటున్నారు లేనిచో కవ్వాల్ టైగర్ జోన్ ఎత్తివేత కు మరో ఉద్యమం తప్పదని వారు హెచ్చరించారు.పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం మాట్లాడుతూ టైగర్ జోన్ నీ వెంటనే రద్దు చేసి స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించాలని ఎంపీని కోరడం జరిగింది అని తెలిపారు. రోజురోజుకీ ఫారెస్ట్ అధికారుల ఆగడాలు ఎక్కువైతున్నాయని , ఫారెస్ట్ అధికారుల బెదిరింపులకు అడ్డుకట్ట వేయాల్సిందిగా ఎంపీని కోరడం జరిగిందన్నారు. వెదురు ఉత్పత్తుల మీద నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని కోరడం జరిగింది అన్నారు ఈ సమస్యల మీద పార్లమెంట్లో చర్చించవలసిందిగా కోరారు దీనికి ఎంపీ కూడా సానుకూలంగా స్పందించారు



### నాగరగిరి ప్రీతం ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు

## పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ శంకర్

వెల్దండ,జనవరి,06(జనసముద్రం న్యూస్)

ఇటివల నూతనంగా రంగారెడ్డి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన పంది పెంటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ఆఫిస్ ఓపెనింగ్ కార్యక్రమంలో రాష్ట్ర %ాజ% కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ని కడ్తాల్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్ మాజీ సర్పంచ్ పోతుగంటి శెంకర్ మర్యాద పూర్వకంగా కలిసారు,ఈ సందర్బంగా ప్రీతం మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో గౌ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల కోసం అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వస్తుంది, దళితులకు ఎస్సి కార్పొరేషన్ ద్వారా నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుంది అని అన్నారు..కార్యక్రమంలో, ఈర్లపల్లి జగన్ శ్రీను రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# రైతన్నల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తోంది

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ :



కడెం : రైతన్న మేలుకోరే ఏకైక ప్రభుత్వం తమదని,అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం కడెం మండలంలోని కడెం ప్రాజెక్ట్ దిగువన రబీ పంట సాగు చేసే రైతుల వ్యవసాయ పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కడెం ప్రాజెక్టు మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం 9 కోట్ల46 లక్షలు మంజూరు చేసిందని, పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకోని పూడికతితకు పూనుకుందని తెలిపారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ ను గాలికి వొదిలేసిందని మండిపడ్డారు. 1సంవత్సరంలోనే ప్రాజెక్టుకు పునర్ వైభవం తీసుకోచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కడెం ప్రాజెక్ట్ మళ్ళీ పూర్వవైభవం సంతరించుకుందని ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. యాసంగి పంట పండించే రైతులు నీటిని పొదుపుగా వాడాలని సూచించారు.17వేల ఎకరాలకు నిరందుతుందని, సకాలంలో పంటలను పండించాలన్నారు. త్వరలో రైతు భరోసా పథకం కింద 12వేల రూపాయలు అందిస్తామని తెలిపారు.సాగు రైతులతో పాటు కౌలు రైతులకు సైతం ప్రభుత్వం చేయూత నందించనుందని పేర్కొన్నారు. కొందరు మూరు?లు రైతులను తప్పుద్రోవ పట్టించి ప్రభుత్వంపై బురదజెల్లే ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఫోటో కాల్ పాటించని కురవి

### మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు

జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)

ఫోటో కాల్ పాటించని కురవి మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆదివారం కురవి మండల యూత్ అధ్యక్షుడు జన్మదిన సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం రసాభాసగా జరిగింది అలాగే ఆయన జన్మదిన సందర్భంగా ఫోటో కాల్ పాటించలేదని కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఆయనపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కురవి మండల యూత్ అధ్యక్షులు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిన వ్యక్తి అని ఇంకా కాంగ్రెస్ లోనే ఉంటూ బిఆర్ఎస్ తోటి వారు చెప్పిన విధానాన్ని పాటిస్తున్నారని కొంతమంది సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అయితే జరగబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుసగుసలు చెప్పుకుంటున్నారు. కురవి ఉండే కొంతమంది నాయకులు ఫోటో కాల్ పాటించకుండా యూత్ అధ్యక్షుడు ఆయన ఇష్టానుసారంగా ఫోటో కాల్ పాటించకుండా ఫ్లెక్సీలో ఇష్టం వచ్చినవాళ్లు ఫోటోలు వేయించుకున్నారని సీనియర్ నాయకులు ఆవేతన వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బిఆర్ఎస్ తొత్తులుగా వివరిస్తున్నారని కొంతమంది సీనియర్ నాయకులు చెప్పుకుంటున్నారు ఇప్పుడైనా స్పందించి ఎమ్మెల్యే ఇలాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పార్టీ సీనియర్ నాయకులు కోరుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం

**దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం**

**రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది**

**దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నం**

**గత పదేళ్లలో తెలంగాణను ఆర్థికంగా దివాలా తీయించిన బిఆర్ఎస్ పార్టీ**

**రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కండ్లలో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దు**

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):మధురానగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ.12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది.గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని మారుతికంగా దివాలా తీయించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ముంచిన రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచింది.గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం 500 రూపాయలకే సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలో నిప్పులు పోసుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాల రూప కల్పనకు కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, చొప్పదండి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒడ్నాల యగ్నేష్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య, బుర్గు గంగన్న, రోమాల రమేష్, కొల్లిపాక స్వామి, పడ్నాల రాజన్న దోర్నాల శ్రీనివాసరెడ్డి, బట్టు లక్ష్మీనారాయణ, కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, మేర్గ కొండయ్య, అట్లా శేఖర్ రెడ్డి, పడతపల్లి కిషన్, బైరి సంపత్, రుద్ర మల్లేశం, చందు, కరుణాకర్,మధు, సతీష్, మంత్రిలత, కొల ప్రభాకర్, వేముల అంజి, మంత్రి మహేందర్, కుమార్, నవిన్, మ్యాక వినోద్, తదితరులు పాల్గొన్నారు.



### బియాన్ డోనర్ సంస్థ ఆధ్వర్యంలో.

### దబ్బతోగు గ్రామంలో రగ్గులు, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

జన సముద్రం న్యూస్.అశ్వారావుపేట : బియాన్ డోనర్ స్వచ్ఛంద సేవా సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని దబ్బతోగు కాలనీలో 140 కుటుంబాలకు సుమారు 50 వేల రూపాయలు విలువచేసే రగ్గులు, పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. బియాన్ డోనర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శివ, మణి, వెంకటరమణ, మణికంఠ, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, చైతన్య లు హైదరాబాదు నుండి దబ్బతోగు కాలనీలో పాస్టర్ బేతాళ ఆనంద్ ఆధ్వర్యంలో పేద గిరిజన కుటుంబాలకు, వారి పిల్లలకు చలికాలం సందర్భంగా రగ్గులు, విద్యార్థులకు బెన్ టెన్ స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ బియాన్ డోనర్ సంస్థ దేశంలో అనేక రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వెనుకబడిన పేద బలహీన వర్గాలు, గిరిజనులు, వలస గొత్తి కోయలు అనేకమందికి చేయూతనిస్తూ వారి అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. సమాజంలో అందరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని, అందులో భాగంగానే తాము కూడా తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనేక వెనుకబడిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించటం, విద్యుత్ సదుపాయం లేని ప్రాంతాల్లో సోలార్ లైట్లు పంపిణీ చేయడం, దుస్తులు, రగ్గులు పంపిణీ చేయడం ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. అనేకమంది దాతలు ముందుకు వచ్చి బియాన్ డోనర్ సంస్థ ముందుకు వెళ్లేలా సహకరిస్తున్నారని, వారందరికీ సంస్థ తరపున ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మా సంస్థ ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు, గిరిజనులకు సేవలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సేవకుడు జక్కుల రాంబాబు, దబ్బతోగు చర్చి ఫాస్టర్ బేతాళ ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




### సమగ్ర శిక్ష ఉద్యోగుల మహాపాదయాత్రలో పాల్గొన్న పట్టభద్రుల

### ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 05 జనసముద్రం న్యూస్సమగ్ర శిక్ష అభియాన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అయినటువంటి రాజన్న సిరిసిల్ల ,జగిత్యాల, కరీంనగర్ పెద్దపల్లి జిల్లాలోని సమగ్ర శిక్ష అభియాన్ గత 28 రోజులుగా నిరవధిక సమ్మెలో భాగంగా ఈరోజు జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రమునకు మహా పాదయాత్రగా వెళ్లి తమ సమస్యలు పరిష్కరించేలా సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి బుద్ధి జ్ఞానం ప్రసాదించమని సుమారు 1000 మంది కొండగట్టు పుణ్యక్షేత్రానికి మహా పాదయాత్ర నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు మాట్లాడుతూ ఏదైతే హనుమకొండ సభలో ఛాయా తాగే లోపు మీ సమస్య పరిష్కరించుతానని మాయ మాటలు చెప్పి ఈరోజు గద్దెనెక్కారు మీరు చెప్పిన మాట పై నిలబడి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు సమాన పనికి సమాన వేతనం ,మహిళలకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు,10 లక్షల హెల్త్ కార్డు, 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ప్రభుత్వంలో వీరిని విలీనం చేసి ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఏవైతే వసతులు కల్పిస్తున్నారో సమగ్ర శిక్ష ఉద్యోగులు కూడా ఆ వసతులు కల్పించాలని కొండగట్టు ఆంజనేయస్వామిని వేడుకున్నారు. మానవహారంతో నిరసన వ్యక్తం చేశారు




### రాష్ట్రస్థాయి అనీయత విద్య బోధకులు మరియు (నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ స్టేట్ తెలంగాణ) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 05 జనసముద్రం న్యూస్

రాష్ట్రస్థాయి అనియత విద్యా బోధకుల మరియు సూపర్వైజర్ల సమావేశము నేడు కరీంనగర్ జిల్లాలో నందిని స్కూల్లో సమావేశం జరిగినది పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు మాట్లాడుతు రాష్ట్రంలో ఉన్నటువంటి అనియత విద్య బోధకుల సమస్యను శాసనమండలిలో లేవనెత్తి మొదటి గొంతుగా నేనే ఈ సమస్య పరిష్కారం కోసానికి కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కె సమిరెడ్డి గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసిర్ హమ్మద్ గారు మరియు కార్యవర్గ సభ్యులు వి.సత్యనారాయణ,భాస్కరు ధర్మారావు జిల్లా అధ్యక్షులు అంజయ్య, యూసఫ్ ఖాన్ గారు వివిధ ప్రాజెక్టుల నుంచి ఇక్కడ సమావేశం జరిగింది ఈ సమావేశానికి చాలా అధిక సంఖ్యలో అనియాత విద్యా బోధకులు సూపర్వైజర్లు హాజరు కావడం జరిగింది 22సంవత్సరాల సమస్యను ఈరోజు దానిపై చర్చ చేయడం జరిగినది భవిష్యత్తు కార్యాచరణ ఆలోచన చేసి దీన్ని హైకోర్టు ద్వారా మన సమస్య పరిష్కారం చేసుకోవడం కోసం ఇక్కడ సమావేశమైనము నిర్వహించడం జరిగింది ఈ సమాసం వేషానికి సభ్యులందరూ ఏకగ్రీవంగా అంగీకరించి రాష్ట్ర నాయకత్వానికి పూర్తి మద్దతు తెలపడం జరిగింది.



### ఉత్తమ సామాజిక మహిళా అవార్డు అందుకున్న అకినపల్లి శిరీష

( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 5 హుజురాబాద్) ఆదివారం రోజు హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి భవన్ లో జరిగిన పండగల సాయన్న 150జయంతి సందర్బంగా ఉత్తమ సామాజిక మహిళా అవార్డ్ శిరీష ఆకినపల్లి కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రో.కోదండరాం ఎమ్మెల్సీ పాల్గొన్నారు. అవార్డు అందుకున్న శిరీష మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితమే సాయన్న పేదల కోసం ప్రాణం త్యాగం చేసిన ఆ యోధుని చారిత్ర ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని అన్నారు. అవార్డు అందుకోవడం పట్ల శిరీష సంతోషం వ్యక్తం చేశారు